గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు ఆర్ధవార జాతీయ పత్రిక

102976

సంపుటము ౧౯ ... హైదరాబాదు ... తారణ సం. ఆషాఢ శు. ౮ [...] గురువారము ... సంచిక ౧౯

(... వార్తలు, ... ఆర్థిక ... సాంఘిక, విద్యా ... ... వివరములు ... ప్రచురించబడును. ... మేనేజర్ ... సుల్తాన్ బజారు, హైదరాబాదు - దక్కన్)

చెర్బర్గ్ పతనము

౨౦,౦౦౦ల మంది జర్మన్ ఖైదీలు

లండన్, జూలై ౨౩

మిత్రమండలివారు పశ్చిమయూరప్‌పై దండయాత్ర సాగించియిప్పటికి మూడువారములైంది. ఇంత కొద్దికాలములోనే చెర్బర్గు ద్వీపకల్పములో ఎక్కువ భాగాన్నంతా వశపరచుకొని, తుదకు చెర్బర్గ్ నగరాన్ని గూడా వశపరచుకొన్నారు. చెర్బర్గు యీ ప్రాంతములో చాలా ముఖ్యమైన రేవుపట్టణము. అందువల్ల దాని ఆక్రమణ మిత్రమండలివారికి ముందుకు చాలా లాభకారి. చెర్బర్గు నాక్రమించుటలో అమెరికా సేనలు చాలా సాహసంతో పోరాడినవి. జర్మనులు గూడా యీ ముఖ్యప్రదేశాన్ని పోగొట్టుకొనుటం కంటే తమ ప్రాణములను పోగొట్టుకొనుట ఉచితమని తలచి, చాలా తీవ్రముగా పోరాటము సాగించినారు. అమెరికా శాల్బర్లు, టాంకు దళముల సహాయముతో నగరప్రవేశానికి తలపడినవి. నగరరక్షణార్థమై నియోగించబడ్డ జర్మనులు యీ అమెరికా సైన్యాలవరదను ఆపజాలకపోయినవి. ఇంతేగాక వారివద్ద మందుగుండు సామాను గూడా ఖర్చు అయిపోయినది. బాహాబాహీ యుద్ధము జరిగింది. పైనుంచి విమానముల, క్రిందినుండి టాంకుల అగ్నివర్షము కురిపిస్తూ నానాభీభత్సం పట్టిస్తూయుండగా, క్రమక్రమంగా అమెరికా దళములు చెర్బర్గునగరప్రవేశము చేసినవి. జర్మనులు యీ కోటనుండి బయటికి వెళ్ళకుండా తగినప్రయత్నములు వెంటవెంటనే చేయబడినవి. ఈ సమయములో మిత్రమండలివారు, జర్మనులను పోరాటమాని చెర్బర్గును వశము చేయవలసినదని కోరిరి. కాని వారాహితమును పెడచెవిని బెట్టి నగరవీధులలో నక్కి యుద్ధము చేయ మొదలుబెట్టిరి. అమెరికా సైన్యాలు శత్రువును వెదికి వెదికి కొట్టుచూ, నగరములో మూడుపాళ్లు వశము చేసుకొనిరి. అప్పటికే ౩,౪౦౦ మంది జర్మనులు ఖైదీలుగా పట్టుబడిరి. తరువాత స్మశానమైన పట్టణముపై యుద్ధము చాలించి జర్మనులు అక్కడక్కడ చిన్న చిన్న గుంపులుగా చీలిపోయి పోరాటము చేయుచున్నారేగాని, మొత్తముపై నగరమంతయు మిత్రమండలివారివశమైపోయినది. ఈ దండయాత్రలో చాలా ముఖ్యమైనసంగతి యేమనగా: ఈ దండయాత్ర ప్రారంభమునుండి యింతవరకు ౨౦,౦౦౦ శత్రువులు ఖైదీలుగా తీసుకొనబడినారు. ఈ స్థితిలో యున్నప్పటికి యింకా చెర్బర్గు వశము కాలేదని జర్మనులు చెప్పుకొంటున్నారంటే, విశ్వసనీయమా? అయినా, ఏమో! ఉన్న కొద్దిమంది తుదివరకూ పోరాటానికి సిద్ధముగా యున్నట్లు కనబడుచున్నది.

కెయిన్ వద్ద బ్రిటిష్, కనడావారల సైన్యాలు స్తబ్ధతనువదలి మరల పోరాటము ... సాగించినవి. యిచ్చట మిత్రమండలి ... [illegible] ఎక్కువగా యున్నవని, ... యిచ్చటి పరిస్థితి మెరుగైనదనీ, చాలా అనుకూలముగా యున్నదనీ ... ఒక ముఖ్య అధికారి తెలుపుచున్నాడు.

టిల్లీవద్ద మిత్రమండలివారు ... టాంకులతోను పురోగమనము ... గొప్ప పోరాటము జరిగినమీదట ధ్వంసమైపోయిన యీ పట్టణాన్ని పట్టుకొన్నారు.

ఇటలీలో జర్మనుల పలాయనము

... ౨౩

జర్మనులు ... ఫ్లారెన్సు పట్టణముగా ... భయపడ ... ప్రారంభించారు. లెగ్‌హారను వద్దనుండి ... మైళ్ళ ... రములోయున్న సియాంబినో రేవునుగూడా వశమాతప్పినదని వారు గట్టిచేసుకొన్నారు. మిత్రమండలివారి ఐదవదళము శత్రువు నడిమిపెట్టి యుంచి పెక్కుప్రదేశములలో ముందుకుపోవుచున్నారు. ౧౦౦౦ మంది శత్రువులు ఖైదీలయిరి. వీరు అంకొనానగరమునకు పశ్చిమముగా పురోగమనము సాగించుచున్నారు.

ఎనిమిదవదళము సేరుల ఆడ్రియాటిక్ తీరము న గ్రాసెట్టోనుండి సేనాగ ... త్రోవలో పురోగమనము సాగిస్తూయున్నవి. ఇటలీయందలి ముఖ్యనగరమయిన పైసా, ఫ్లారెన్సులు మిత్రమండలి వారికి యింకా ౫౦ మైళ్ళ దూరములోనే యున్నవి.

రష్యారంగము

ఈ మధ్య సద్దుమణిగియున్న రష్యారంగములో మళ్లీ కొంత విజృంభణమేర్పడినది. తెల్లరష్యాయందు, జర్మనులు తూర్పుగా నిర్మించుకొన్న రక్షణశ్రేణిపైన రష్యన్ యోధులు ఆక్రమించినారు. పోరాటమంతా యిదివరలో వైటెబ్స్కు వద్ద కేంద్రీకరించియుండెను. జర్మనులు క్రమ క్రమముగా దానిని వదలివేయ మొదలుపెట్టగానే రష్యనులు దానిని పట్టుకొనిరి. దీనితోబాటు లెనిన్‌గ్రాడ్‌నుండి ఒడెస్సాకువచ్చు గొప్ప రోడ్డుపై యున్న జ్లోబిన్ అనే ప్రదేశాన్ని గూడా పట్టుకొన్నారు.

ఇప్పుడు యుద్ధరంగము బోరిసావ్ వద్దకు జరుగుచున్నది. యీ ప్రదేశము స్మోలెన్స్కు నుంచి మిన్స్కుకు పోవురోడ్డుపై వైటెబ్స్కుకు ౮౦ మైళ్ళ దూరములో యున్నది.

భూత విమానముల పీడ

ఇంగ్లండుకు దక్షిణభాగము పైకి భూతవిమానములు మళ్లీరావటము మొదలుపెట్టినవని జూలై ... తేదీనాటి లండన్ వార్త తెలుపుచున్నది. గతరాత్రి చాలా తీవ్రముగా వీటిక్రమము గలిగించినవట యీ దయ్యాలు, చాలా ... పట్టణాలమీదికి రాకుండా సముద్ర మధ్యమునను పొలములలోను పడేటట్లు కాల్చి వేసినారట. యీ దయ్యపువిమానాలు రెండు ఎట్లాతప్పినవో పోయి, దక్షిణస్వీడన్‌పై పడినవట, దీని విషయమై సంజాయిషీయివ్వమని స్వీడన్‌ప్రభుత్వం జర్మనీని అడిగింది, ముందిట్లా జరుగకుండా చూస్తామన్నారు జర్మనులు. వీటిని త్రిప్పికొట్టుటకు ప్రయత్నములు జరుగుచున్నవి.

బర్మారంగము

చైనావారిసేనలు, చిండిట్‌దళములు కొన్ని మోగాంగ్‌కు గొప్పపోరాటముసలిపి వశము చేసుకొన్నవి. ఈరంగములో యున్న బ్రిటిష్‌సైన్యాలు నదిపైయున్న వంతెనకుండి స్టేషనువరకున్న రైలుబాటను వశపరచుకొన్నవి.

మిట్కీనా రంగములో అమెరికా సైన్యాలు రాధాపూర్ రోడ్డును పశ్చిమముగా ... పురోగమనము సాగించుచూ ఒక ముఖ్య ప్రదేశమును పట్టుకొన్నారు.

కొహీమా-యింఫాల్ రోడ్డుపై సైన్యపరిశోధనము జరుగుచున్నది. జపానువారు చిందరవందరగా విడిపోవుచున్నారు. ఇంఫాల్‌కు ఉత్తరము ఉత్తరవైపుననున్న దూరములో ఒక్కదళము ఒకటే శత్రువులపై దెబ్బతీసి చాలానష్టము కలిగించినవి.

ఉక్రూల్ రోడ్డుపై ... బర్మావారు ... కొన్ని ... పట్టణాలు, తిరుగుదాడులు చేయుచున్నారు.

భారతీయ స్వాతంత్ర్యానికి చియాంగు గారిసిఫారసు

అండన్ జూలై ౨౪

అమెరికా ఉపాధ్యక్షుడు వాలెస్‌గారితో చియాంగ్ కైషేక్ గారు ఏషియావాసులందరికి పూర్తి స్వాతంత్ర్యము నిచ్చువిషయములో మాట్లాడుచు అందులో ఇండియా విషయమై ముఖ్యముగా ప్రస్తావించి యింటి విషయమున అమెరికావారు ... చేయవలెనని చెప్పిరి.

తుంగభద్రా ప్రాజెక్టు నిర్మాణసమస్య

హైదరాబాదు, జూలై ౨౨

తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణవిషయమై మద్రాసు-హైదరాబాదుల మధ్య జరిగిన ఒడంబడిక నుగురించి ఇరుపక్షముల ప్రతినిధుల సంతకములతో నిర్ణీతమైన ప్రకటనను గావించబడినది.

"తుంగభద్ర నీటిపంపకవిషయమునను మద్రాసు హైదరాబాదు ప్రతినిధులగు శ్రీ కోదండరామమూర్తి నవాబు అలీనవాజ్‌జంగు బహదురుగారలను, ఇతరులునుగల సభయందు ఈసూత్రము అనుండి జరుగుచున్న సంప్రదింపులు సఫలమగుయునని, ఈ యొడంబడికాను సారము మల్లాపురమునందు నొక గొప్ప ఆనకట్ట ... నిర్మింపబడగలదు.

తుంగభద్ర జలాశయ నిర్మాణసమస్య సర్ సాలార్జంగు కాలమునాటినుండి ఎన్నియో మార్పులు చెందింపబడెను. కాని హైదరాబాదునకు పూర్వము కలిగిన, కొంతకాలము రూపుమాపబడుచున్న మన ప్రభుత్వమువారును, మద్రాసు, మైసూరు ప్రభుత్వములు ... తుంగభద్రనీటివలన లాభము పొందు విషయమై సంప్రదింపులు సాగించుచుండిరి ... ఆటంకములు పరిష్కరించగలిగిరి.

... తిరుమలదగ్గర ఉదకమండలమునందు మద్రాసు, మైసూరుల మధ్య నొక యొడంబడిక జరిగెను. ఇప్పుడు హైదరాబాదు ప్రభుత్వమువారి యొడంబడికయందు భాగస్థులైరి. ... బొంబాయి ప్రభుత్వమువారి ... యొడంబడికయందు చేరవలసి యున్నది.

> న్యాయ సూత్రములను, ఆజ్ఞలను పాటించుటయే దేశముయొక్క సర్వతో ముఖాభివృద్ధికి మూలకీలకము.
>
> హైదరాబాదు కోమినియిక్ పబ్లిక సెక్యూరిటీ కమిటీ.

ప్రకటన

తెలియచేయుటయేమనగా దాస్టేషను శంకరుపల్లి తా. జూనుబి జి. అత్రాపు బల్దా సర్వేనంబరు ముబారిక్‌లో యింతవరకు ... ఆబాద్ సన్ ౧౩౫౩ఫ రోజు కొత్తగల మడిగెల తామీరు గురించి కొన్ని స్లాట్సులు ... దూబారా హర్రాజు అయివుండెను. అట్టిదూబారా స్లాట్సులు మరియుకొన్ని కొత్తస్లాట్సుల ... హర్రాజు ... అమర్దాదు సన్ ౧౩౫౩ఫ. రోజు ... శంకరుపల్లిలో ఆలీజనాబు అవ్వల్ తాలూకాదారు సా. మిజులాసుపై ... దూబారా జారుకాబోవుచున్నది. ... తెలియచేయనైనది.

మోతేమద్ అవల్
మజలిసు జి- అత్రాపుబల్దా

ప్రభుత్వాజ్ఞలకు మేజిస్ట్రేట్ల తప్పుఅర్థాలా?

గాంధిగారు అరెస్టు చేయబడిన మరుక్షణము నుండి భారతీయ ప్రభుత్వము వారితో—ఖైదీలతో మొదటగా ప్రవర్తించుట, కుమారప్పతో సహా సర్దార్ వల్లభాయిపటేల్ గారినిర్బంధము, సెక్యూరిటీ ఖైదీలకు జాబులు వ్రాయుట, మహాదేవ దేశాయి మరణము, నవజీవన్ ముద్రణాలయము పైన హరిజన్ పైర్ప్రసారము భాంసాలి నిరశనదీక్ష మొదలైన విషయాలపై ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుతూనేయున్నారు.

గాంధిగారి జాబులకు బొంబాయి ప్రభుత్వము వారు సమాధానమిస్తూ విద్రోహకరమునకై కాగితములన్నిటిని నాశనము చేయమన్న ప్రభుత్వమువారి ఆజ్ఞను మేజిస్ట్రేటు తప్పు అర్థము చేసుకొన్నందువల్ల హరిజన్ పైర్పను దగ్ధపెట్టదని హరిజన్ యొక్క పాత ప్రతులన్నియు నాశనము చేయబడినవని తెలిపినారు.

జైపూర్‌లో ఉర్దూ నిర్బంధములేదా!

క్రొత్తఢిల్లీ జూలై ౨౩

అఖిలభారతహిందీసాహిత్య పరిషత్తు వారు, జైపూరు సంస్థానములో ఉర్దూనిర్బంధము ను తొలగించుడి అని తీర్మానమును చేసి జైపూరు ప్రభుత్వమునకు పంపుకొని యింతలో దానికిజవాబుగా జైపూర్ ప్రభుత్వప్రకటన శాఖవారు ఉర్దూనిర్బంధమును గురించి ... యింతవరకు కాలేదు. కనుక యీకోరిక అసందర్భమని జవాబిచ్చిరి.

ఇండియా క్షామవిచారణ సంఘమేమి

క్రొత్తఢిల్లీ జూలై ౨౩

భారతదేశమునందు ముఖ్యముగా బెంగాల్‌లో ౧౯౪౩ సంవత్సరములో గలిగిన కరువు దానివెంబడే గలిగియుండిన వ్యాధులకు కారణములను విచారించి అట్టివి మరల జరుగకుండ చేయుటకు సలహానిచ్చుటకై ఒక విచారణ సంఘమును భారతప్రభుత్వము వారు ఆర్డినెన్సుద్వారా నెలకొల్పినారు. గతనవంబరు మాసములో అసెంబ్లీసభ్యుల సూచనను పురస్కరించుకొని ... చేసిన వాగ్దానమును ఇప్పుడు పూర్తిజేయుచున్నారన్నమాట.

ఇదివరకే యిండియాప్రభుత్వముచే నియమింపబడిన సర్ జోసఫ్ భోర్ గారి అధ్యక్షతన భారతదేశమున యుద్ధానంతర ఆరోగ్యాభివృద్ధికై సూచన ... విచారణసంఘమువారి కృషితో ... [illegible]

భూత విమానాల విశ్వకర్త

పైలట్‌లేకుండా నడచు విమానాలను సృష్టించిన ... జర్మన్ కాన్స్టాంటిను ... సినిమాకంపెనీలో ... చిత్రాలు తయారుచేస్తుండే ... [illegible]

ఏషియావాసులకు స్వపరిపాలన

చుంగ్‌కింగ్ జూలై ౨౩

అమెరికా ఉపాధ్యక్షుడైన వాలెస్‌గారికి చుంగ్‌కింగ్‌నందు చాంగ్‌కైషేక్‌గారు చేసిన విందు సందర్భములో వాలెస్‌గారు ప్రాచ్యఆసియానుగురించి మాట్లాడుచు జపానువారిచే బలవంతముగా తీసుకొనబడిన చైనాప్రదేశములన్నియు తిరిగి యిప్పించబడును కొరియాకు స్వాతంత్ర్య మిచ్చుటకు వాగ్దత్తమిచ్చబడినది. తాయిలాండుకు యథాప్రకారము జాతీయప్రభుత్వముద్ధరింప బడును.

ఆసియాలో యింకను రాజకీయముగాను జాతీయముగాను వేరువేరు ప్రదేశములున్నవి. వారందరును కాలనీలవలె యితరులపై ఆధారపడియున్నారు, వారిస్వాతంత్ర్యాభిలాషను గూడ యుద్ధవిజయానంతరము వెంటనేతగినఏర్పాట్లు చేయవలయును. అనిరి,

పంచగనీలో నాయకులకు ఆహ్వానము

పూనా జూలై ౨౪

ప్రముఖభారతీయ నాయకులను కొంతమందిని అనగా రైట్. ఆ. శ్రీనివాసశాస్త్రి తేజబహదూర్‌సప్రూ జయకర్ యస్. రాధాకృష్ణన్ మొదలైన వారితో సంప్రతించుటకై మహాత్ముడు పంచగనీకి వారిని ఆహ్వానించాడు. యీ సమయమునందే మహాత్మునితో కలియుటకై లోగాడ్జిప్రిసేను కొన్నవారు గూడవచ్చి కలవవచ్చునని మహాత్ముడు తెలిపినాడు. సర్ హెచ్ పి. మోడీగారు గాంధిగారిని జుహూలో రెండుపర్యాయము లందర్శించి యుండిరి. వారుగూడ పంచగనీకి మరల వెళ్ళుచున్నారు. శ్రీ రాజగోపాలాచారిగారు మహాత్మునితో ... పూనాకే వస్తున్నారని తెలుస్తున్నది. పూనానుండి మహాత్ముడు ... [illegible]

మహాత్ముని ఆరోగ్యము

పూనా జూలై ౨౪

మహాత్మునికి ... [illegible] ... మహాత్ముని ... పూర్తిగా ... మహాత్ముడు ... [illegible] ... జరుగుచున్నది.

గోలకొండపత్రిక

తారణ సం॥ర ఆషాఢ శు॥ ౯ గురువారము

శ్రీ. శే. బహదూర్‌ఖాన్‌గారు

హైదరాబాదు మత రాజకీయ రంగములో ఒక ఉల్కాపాత మయ్యెను.

నవాబ్ బహదరుయారుజంగు బహద్దరని హైద్రాబాదులోను, యార్జంగు అని బ్రిటిషిండియాలోను, ఖాయదెమిల్లత్ అని ముసల్మానులలోను ప్రఖ్యాతి గాంచిన ముస్లిం నాయకుడు తటాలున కీర్తికాయుడయ్యెను. హైదరాబాదు రాష్ట్రములోని ముస్లిములనేకాక బ్రిటిషిండియా ముస్లిములనుకూడ దుఃఖసాగరములో ముంచిపోయెను. హిందువులు తమ సోదరవర్గమువారి వియోగముతో మంచి సానుభూతి చూపినారు- అదే సరియగు పద్ధతి.

మనదేశ దురదృష్టముచేత కొందరు బహదూరుఖాను వంటివారు ఒక్క మతవర్గానికే పనిచేయుచూ ఇతర మతవర్గములవారికి అనుకూలురుగా నుండకపోయిరి. హిందువులలోసావర్కరు, మూంజే, పరమానందువంటివారున్నూ అట్టివారే. బహదూరుఖాన్‌గారు తలచియుంటే ఒక్క దినములో హైదరాబాదులోని అన్నిమత వర్గాలకున్నూ ఏకైక నాయకత్వము వహించియుండేవారు. హిందూ నాయకులు కొందరు పలుమారు వారినట్లుచేయుటకుకూడా కోరియుండిరి.

హైదరాబాదు మత రాజకీయ రంగములో హైదరాబాదు రాజ్యాంగ సంస్కరణములకు ముందు బహదూరు ఖానుగారిని జనులు ఎరుగరు. రాజ్యాంగ సంస్కరణములతోపాటు వారు పైకి వచ్చిరి. సంస్కరణముల మూలాన ముస్లిములు అల్ప సంఖ్యాకులగుటచేత వారికి సర్వవిధాల నష్టమని వారు భావించి అట్టిది కానీయకుండా ప్రభుత్వమువారిపై యొత్తిడి కలిగించుటకు అంజుమనె ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అను సంస్థను స్థాపించి దానిశాఖలు ప్రతి తాలూకాలో వ్యాపించి ముస్లిములలో అపూర్వమగుజాగృతి కలిగించిరి. వారి యుద్దేశాలు నెరవేరెను. ముస్లిముల ఆధిక్యము అన్నివిధాలా స్థిరపరుపబడెను.

*బహదూరుఖానుగారికి ఇస్లాం మతము, ముస్లిముల ఆధిక్యము, ముస్లిముల వ్యాప్తి, మతప్రచారము, ముస్లిములఆర్థికాభివృద్ధియు, ఉద్యోగాలప్రాధాన్యమును, రాజ్యాంగవశీకరణములన్నీ ప్రధానముగా నుండెను. రాత్రింబవళ్లు దానికై శ్రమించిరి. అట్టిపని యేయితర ముస్లింకూడా చేసియుండలేదు. వారు ముస్లిములకు, ఇస్లామునకు చేసినసేవను ముస్లిములేకాక హిందువులును అందరును బాగా యెరిగియున్నారు. దానికి నిదర్శనాలు చూపించు అవసరములేదు. అయినను వారు చనిపోయిన వార్త వినగానే వారినిగూర్చియిట్టు పత్రపు వ్రాసిరి మ. ఘ. వ. నిజాం ప్రభువు గారిట్లు సెలవిచ్చినారు.

* నిస్స్వార్థముగా అతడుచేసిన సేవలను తనజాతికి, తనమతానికి,చేసెనో అవి ప్రశంసాపాత్రములు. తన మతానికి తనజాతికి అతడు చేసిన సేవలు శాశ్వతముగా [illegible] యుండగలవు"

వర్తుప్రత్రికయు, రహబరె దక్కన్ పత్రికయు

"[illegible] తన సంఘము నకు సేవచేసిన నాయకుడు పోయెను" అనివా

ఖాయదెమిల్లత్ అనగా మత నాయకుడు అగుబహదూరుఖానుగారు గొప్పవక్త- అతని ఉర్దూ ఫార్సీ పాండిత్యము అద్వితీయము. అరబీలోకూడా గొప్ప పండితుడు. అందు మాట్లాడుటకూడా నేర్చియుండెనని విందుము. అతడు మాట్లాడితే దాపరికంలేని మాటలను మాట్లాడేవాడు. ఇతరులకు చేదుగానున్నను ఆ భావములను ప్రకటించుటకు జంకేవాడుకాడు.

అతనికి ఇస్లాం మొదటి ప్రాణవాయువు. శ్రీప్రభువుగారిపై భక్తి రెండవ ప్రాణవాయువు. ఈ రెంటికై ఆయన జీవించియుండెను. ఇవి అతనినుండి తొలగించియుండిన అతనిలోని శక్తి, తేజస్సు, నానారూపాలు అన్నియు మాయమయ్యేవి.

బహదూరుఖాన్ గారంటే ముస్లిం ప్రజలకు, ముస్లిం అధికారులకు తుదకు శ్రీ ప్రభువుగారికి అత్యంతమగు ప్రీతి. బహదూరుఖానుగారిని మించిన కోటీశ్వరులున్నారు గొప్పనవాబులున్నారు గొప్పమాన్సబుదారులున్నారు, గొప్ప మత గురువులున్నారు. కాని వారికిగౌరవము బ్రతికినప్పుడుకానిచచ్చినప్పుడుకానిజరిగియుండలేదు జరుగదు. బహదూరు ఖానుగారి కళేబరమునుచూచి వారివారిని పరామర్శించుటకు మ. ఘ. వ. నిజాం గారు, బీరారు యువరాజుగారు శ్రీ ప్రధానామాత్యులు, గౌ॥ ఆర్థికమంత్రి మున్నగువారు వెళ్ళిరంటే అది సామాన్యవిషయమా?

బహదూరుఖానుగారి చావువలన ముస్లింవర్గానికి తీరనినష్టం కలిగినది. మేము బహదూరుఖానుగారి చాలా భావాలతో ఏకీభవించి యుండలేదు. "మరణాంతాని వైరాణి" అని శ్రీ రామచంద్ర భగవాను లన్నట్లు గా ఇప్పుడవి ముందు వేసుకొనుట భావ్యము కానేరదు- ఈ కాలములో భిన్నదృక్పథాలు వృద్ధియైపోయినవి- బహదూరు ఖానుగారి అకాలమరణముచే అందరున్నూ దుఃఖించుచున్నారు- [illegible] వాడంటే అతను ఇంకా ఎన్నో యేండ్లు [illegible]నుండి యెంతయో దేశ సేవ చేయవలసిన వాడై యుండెనని అందరున్నూ అంటారు-

బహదూరుఖానుగారిస్మృతికి మేము మాహృదయపూర్వకమగు సానుభూతిని తెలుపుకొనుచు వారియాత్మశాంతికై భగవానుని ప్రార్థించుచు వారి కుటుంబమునకు [illegible] బంధువులకు మా సార్థక విచారమును [illegible] కొనుచున్నాము-

లిండీలో దిక్కు-పరిస్థితి

[illegible]

[illegible] వచ్చును-

ఇండియా సమస్యలో

రూజ్వెల్టు జోక్యము

అమెరికా కాంగ్రెసువారున్ను, ప్రముఖ కర్తలున్నూ రూజ్వెల్టుగారిపై చేసిన ప్రభావ ఫలితముగా వారుఇండియాపరిస్థితులలో ఏర్పడిన జోక్యముపుచ్చుకొని ప్రతిష్టంభనమును త్వరలో అంతమొందించుటకు ప్రయత్నముచేయున్నారని తెలియుచున్నది. ఈమధ్య వాలెస్ గారు విస్కాన్సిను స్వాతంత్ర్యముకొరకై వ్రాసినవ్యాసముగూడ యీవిషయములో తోడ్పడ ఇచ్చినది. ఇటీవల ఇండియాలోని రూజ్వెల్టుగారి ప్రతినిధి ఫిలిప్సుగారు త్వరలో ప్రతిష్టంభనము అంతమొందించు సాధనము విషయమై గాంధిగారితో సంప్రతించనున్నారు.

సమాధి స్థలాన్ని తీసుకోవాలె.

౬, మేనెల నాడు ఉదయము ౫గం॥౩౦ని॥ లకు గాంధిగారు విడుదలగాబోవు సమయమున యీ క్రింది లేఖను బొంబాయిప్రభుత్వమువారికి పంపిరి.

అయ్యా,

ఈకారాగార పర్యవేక్షకునిచే యిందలి నిర్బంధితులు యీనాడు ఉదయము ౫గం॥౩౦ని॥ లకు వదలివేయబడుచున్నారని తెలిపినారు. శ్రీ మహాదేవదేశాయి మరియు నా భార్యా శవములకు ఈభవన ఆవరణములో దహనము చేసిన కారణమున ఆ పవిత్ర ప్రదేశమును ఆవరణనేర్పరచబడి పవిత్రస్థలముగా యున్నది. ఈ విషయము మీరు గమనించియున్నారు. నిర్బంధమునందున్న వారందరును ప్రతిదినము రెండుపేళల అస్థలముపై చనిపోయినవారి యందలి భక్తి సూచకముగా పుష్పాది ద్రవ్యములనుంచుచుండిరి. ఆగాఖాన్ భవనము నందలి అస్థలమును బాలలోనికి పోయేటందుకు ప్రోవతో సహా ప్రభుత్వమువారు తీసుకొని యీబంధువులు స్నేహితులు ఇంకా అభిలాష మనయిష్టమువచ్చినప్పుడు ఆస్థలమునకు పోవుటకు వీలుండునట్లు ప్రభుత్వము వారు చేయుదురని కోరుచున్నాను. ప్రభుత్వము వారట్లు మంజూరుచేసినట్లు అయితే అస్థలమును పవిత్రస్థలముగాజేసి ప్రతిదినము అచట ప్రార్థనలు జరుగునట్లు చేయవలెనని నాకోరిక. నాయీ ప్రార్థన సంగీకరించి ప్రభుత్వమువారు తగినచర్య తీసికొందురనితలస్తాను. నా పతా, సేవాగ్రామము (పయా)వర్ధ(సి. పి.)

ఇట్లు

(సం॥)యం. క. గాంధి

ఇండియాకు రైలువాగన్లు

క్రొత్తఢిల్లీ, జూన్ ౨౦

రవాణాసౌకర్యాలను వృద్ధిచేయుటకై భారత ప్రభుత్వమువారు ౨౦౦౦౦ రైలుడబ్బాలను తయారుచేయుటకై అమెరికావారికి ఆర్డరుయిచ్చినారట, వాటిలో ఇప్పటికిప్పుడే కొన్ని యిండియాకు చేరినవి. అన్నియు వచ్చిన్నప్పుడు నూతన పద్ధతిపై నిర్మాణము జేయబడు చున్నవి. ఇవిగాక యిండియాలోగూడ కొన్నిడబ్బాలు జేస్తున్నారు. [illegible]

సికింద్రాబాదు కంటోన్మెంటులో స్థాపితమైన "శ్రీఆయుర్వేద ధర్మవైద్యశాల" యందు మే నెలలో నమోదైన చికిత్సగావించబడినవారి సంఖ్య [illegible] పురుషులు; [illegible] స్త్రీలు, [illegible] బాలబాలికలు.

శ్రీ రంగరామ [illegible]

... ...

బెంగాల్‌వార్తలపై గాంధిగారివిషాదము

బెంగాల్ కరువు పరిస్థితులను స్వయముగా చూచి వచ్చిన ఆంధ్రయువకుడొకడు గాంధిగారిని అహమదాబాదులో కలిసి అచటి భయంకరస్థితులను [illegible] కూటికిలేని [illegible] గురించి చెప్పిన ప్రకుమహాత్ముడు చాలా విశాదభరితుడై "[illegible] నావ్యాకమునుమరచిపోవు[illegible]" అనిరి.

జనుపూర్ ఉక్కునిర్బంధనిరసనము

అహమదాబాదు నందలి [illegible] జనుపూర్ [illegible] ఉక్కునిర్బంధమును నిరసించుచు సంపూర్ణ [illegible] హర్తాళ్ [illegible] జరుగుచున్నట్లు [illegible] ఒకతీర్మానము చేసి పంపుకొనిరి.

గాంధీ లిన్లిత్గో జాబులు

లిన్లిత్గో ప్రభువు భారత దేశమునుండి వెడలిపోవునప్పుడు గాంధిగారికిని వారికిని మధ్యయీ యుత్తర ప్రత్యుత్తరములు జరిగెను. ౨౭-౯-౪౩ నాడు గాంధిగారిట్లువ్రాసిరి.

ప్రియమైన లిన్లిత్గో ప్రభువుగారికి

తాము భారతదేశమునుండి వెడలిపోవునప్పుడు తమకొకమాట చెప్పవలయునని యున్నాను. నేనింతవరకు కలియుగౌరవము గలిగిన గొప్ప అధికారులందరిలోను మీరు నాకు అత్యంత విషాదకారణులైనారు. ఒకకాలమందున్నాను స్నేహితుడైన వ్యక్తిని అసత్యస్వరూపముగా భావించినారన్న విషయమును తలంచుకొనుటకు నాకెసిగ్గగుచున్నది, ఒకనాటికైనా గొప్పజాతికి ప్రతినిధులైన మీహృదయములో గొప్పఖాళీపాటు తోచవలెనో-నామన్న విషయమును గ్రహించవలెను శక్తి భగవంతుడు మీకిచ్చుగాక యని ప్రార్థించుచున్నాను. మీకు భారంకాదు.

మిమ్మను గాపుండు

యం. క. గాంధి

లిన్లిత్గో గారిజవాబు

ప్రియమైన గాంధిగారికి-

౨౭ సెప్టెంబరునాటి మీలేఖ నేను నాచేతమ, మాటలను గురించి మీఅభిప్రాయములు,మీరు వర్ణించినవిధమున యున్నందుకు చాలావిచారించుచున్నాను. మీమదహరించిన పనులు యొక్క [illegible] గురించి మీరు విశదీకరించినపద్ధతిని నేను అంగీకరింపజాలనని మీతో మనవిచేయుచున్నాను.

కాలమునకున్నూ, సంఘటనల ప్రతిఫలములకున్నూ యున్న సత్యనిరూపణాశక్తి ఆక్షేపణీయమును అని గర్వముపైనది. దానిపరిణామములు నేనిక్కడ యుపరాకరి ప్రజాలను.

ఇట్లు

లిన్లిత్గో

ఖమ్మం తాలూకా ప్రథమాంధ్రమహాసభ

ఆహ్వాన సంఘము.

ఖమ్మం తహశీల్దారు సాహెబుగారివద్ద జరిగిన సంప్రదింపులు.—

తాలూకా కమిటిఅధ్యక్షులు, కార్యదర్శి,వాలంటీరు నాయకులైన చావా వెంకటయ్యగార్లు యీరోజు ఉదయము తహశీలుదారు సాహెబుగారి యింటి వద్ద కలుసుకొని యీదిగువ విషయములు తాలూకా ప్రజలకు సంబంధించినవి-అడుగగా వారుయిచ్చిన ప్రత్యుత్తరములు—

౧ పాలేరుచెరువు ౧౫ అడుగుల వున్నది. ఆముద్ర రెండవపాదము వెళ్ళినట్లు రైతులకు సేద్యమునకై పదివేల యకరముల సాగుకొరకునీరువదలుతాము వర్షములవలన యింకానీరు వచ్చినయెడల మొదటి రేపటిన్ దాటినా కూడా నీరుయిస్తాము

౨ యిక్కడి ధాన్యమునున్న రైతులవద్ద కాట్రేడర్లు తీసుకొనుచున్న ధాన్యము రైతులకు కుటుంబవ్యవసాయ అవసరములకు మినహాయించియే తీసుకపోతాము. అట్లాగే గిడ్డంగర్లకు ఆజ్ఞయిచ్చినాము. ధరలు కాట్రేడర్లు నిర్ణయించినది మార్కెటురేటుకన్న పల్లాను రు ౮-తక్కువవున్నవి. మాత్రము నిజమే కానియిపైకి రిపోర్టుచేయగలము కాని నేను నిర్ణయించుఅధికారము లేదన్నారు రైతులు తెచ్చుకొనవచ్చునన్నారు ఎక్కువ వున్నవారు ధాన్యము నుయిస్తూపైవిధానముల మంజూరీలు ఉయవచ్చునన్నారు.

౩ ఇయను వ్యవసాయ దారులకు సకాలమునకు అందించుటకై యిదివరకు రిపోర్టుచేసినాము. కాని అదిజిల్లానుంచి తెప్పించుకొనవలెను [illegible] రైతులకు అనుకూలముగా దుర్లభమని తలవిస్తూ,తాలూకాసప్లయి నుంచి కొంత కోటాను పంపుటకై మరల రిపోర్టుఅంపుచున్నారు ప్రస్తుతముయీతాలూకా క్షేత్రములో [illegible] యిచ్చుటకు తాలూకాదారు సాహెబుగారితో సంప్రదించి చేయుదు మన్నారు.

౪ వేరుశనగ (౫) పరుపులు(౩) వరుసగా ఆహారపదార్థములు వేయుటకొరకై జిల్లాల వచ్చినను అందు యీతాలూకా సంగతి [illegible] చెయుచున్నాము వరుసగా (౫) మరియు (౩) మూరలు ప్రతిరైతు నిధిగా ఆహారదినుసులు పుష్కల పంటలో నుండివలయును అను మహాఅభిప్రాయమును రిపోర్టు మాయించినాము మంజూరీ వచ్చినవరకు వర్షాలు ఇవినే ఆయుభిన్న మైపోతుంది గనుక-రైతులకు బహుళ యుకరములు గాకికా ప్రతిరైతు వేయవలయునని తెల్పినారు. ఆహారధాన్యములు ఆంధ్రపు అద్దెవకార్తె వెళ్ళిపోయిన యెడల [illegible] వేయుటకై రిపోర్టుచేయుచున్నాము. యీతాలూకాకై రుకు ఈ ఉమముల గ్రామ భూమిని సారమునుసరించి ఆహారదినుసులు మార్పుతో వేయవలయునన్నారు అట్లుచేస్తూ ప్రభుత్వమునకు తెల్పుకొనవలయునన్నారు.

అబద్ధవార్తా ప్రచారము

గాంధిజీ, ప్రభుత్వకార్యదర్శుల ఉత్తర ప్రత్యుత్తరములు

నిర్బంధస్థానము

౧౮ జూలై ౧౯౪౩

ఇండియాప్రభుత్వ అదనపు

కార్యదర్శిగారికి

క్రొత్తఢిల్లీ

అయ్యా,

నేను ౯ ఆగస్టునాటి కాంగ్రెసుతీర్మానమును ఉపసంహరించుకొన్నానని దినపత్రికలలో పుకారులు చాలా ప్రకటింపబడుచున్నవి.

ఈపుకారులపై చాలాఅనవాళ్లుగూడ చేయబడుచున్నవని తెలుస్తున్నది. గనుక ప్రభుత్వమువారీ పుకారులను ఖండించుచు ఒక ప్రకటన చేయవలయునని సూచించుచున్నాను. ఎందుకనగా, ఆతీర్మానమును రద్దుచేయుటకు అధికారముగాని, కోరికగాని నాకులేదు.

భారతదేశ స్వాతంత్ర్య సాధనోద్యమములో కాంగ్రెసువారొక్కరే సేవచేయుచుండినట్లుయితేయీతీర్మానముకంటె మించి చేయవలసినదింకేదియు లేదని నావ్యక్తిగతాభిప్రాయము.

ఇట్లు

యం. క. గాంధి

... ...

చేరినతేది ౨-౮-౧౯౪౩

జవాబు:

సర్ రిచర్డు టాటెన్‌హాంగారు

సహాయ కార్యదర్శి భారత ప్రభుత్వము

క్రొత్తఢిల్లీ, ౧౯ జూలై ౧౯౪౩

యం. క. గాంధిగారికి.

ఆగాఖాన్ ప్యాలెస్, పూనా.

అయ్యా,

మీరు ౧౮ జూలైనాడు వ్రాసినజాబుకు జవాబుగా, ఇండియాప్రభుత్వమువారు మీరుదహరించిన పుకారు వార్తలను ఖండించుట అవసరమని తలచుటలేదని తెలుపవలసినదని కోరబడినారు.

ఇట్లు విధేయుడు

(సం) ఆర్. టాటెన్‌హాం

ఇండియాప్రభుత్వ సహాయకార్యదర్శి

కొడుకు మృతికై తల్లి పరితాపం

ఖాయదెమిల్లత్ బహదూరు ఖానుగారిమరణ మాసరోజినీ నాయుడుగారు హైదరాబాదు [illegible] అమర్దానాడు రాగానే వినివెంటనే మృతుని భార్యతోదార్సు వెళ్ళిరు ఆమెతమెను చూడగా గాఢమైన కౌగిలి ఆలింగనముచేసుకొని నీకోడుకు పోయెనే యనిపలవరించి కేడ్చెను చాలాసేపుచే సరోజినీ గారి సోదర్సు [illegible] దేవిగారు వెళ్ళిపోయిరి 'బహదుర ఖానుసనాపై చాలా నేను సన్ను అమ్మయ్యా అనిపిలుచుచుండెను అతనుపుట్టక తోడనే నాయుడుకై జన్మించినాడు అతనంటే నాకుచాలా యిష్టం' అనిశ్రీమతిగారు చెప్పిరి-

... ...

అబుల్ హసన్ సయ్యదలీ గారు మరికొందరు కలిసి బేగంగారితో తామంతా ఆ మెయొక్క నిష్కపటమైనట్టి [illegible] మిత్రుడు బంధువు పోయినాడని తలచుచున్నామని తెలిపిరి. అందుపై బేగంగారిట్లనిరి 'దేవుని నిగ్రహం లేదు-కాని దుఃఖానికంతం లేదు నేను వారితో చనిపోవలెనని కోరుచున్నాను. నాకుజేయ చూపిన [illegible] బాగానుపుండి పడు చేవేటట్లు చేయండి

హిందూ సాధువులో [illegible] మంసల్మాను లనపల జేయుచున్నారు-

... ...

ఓ ఔదార్యపాత్ర

[illegible] జూన్ ౨౦

నేపుఢభేదేశ మంత్రి శ్రీ జీవరామ కల్యాణ్ జీగారు తెంపిన స్మారకచిహ్నము జరుపునున్నది. ఇట్టినను ఓ [illegible] కారణముచేత ఈయన తాను వ్యాపారంనుండి సంపాదించిన ధనములో కోటిని ఒకి స్వాధీనము [illegible] కళము చెందెను

పైన ముఖ్యములు అన్నియు కార్యదర్శి అనిని యీతాలూకా రైతుల కోరేయీవ్యవహారము కార్యాలయ [illegible] వంటివి తెల్పి [illegible]

వి.రాజారాం

ఆంధ్రమహాసభ కార్యాలయ కార్యదర్శి-

గాంధి వ్రాసిన ఉత్తర ప్రత్యుత్తరములు

(గతసంచిక తరువాయి)

నిర్బంధావాసము నుండి ... మహాత్ముడు వేవెల్ ప్రభువునకు ... వ్రాసిన లేఖా ముఖ్యాంశములు:

"...మార్చి ... నాటి మీ లేఖలో, కాంగ్రెసు వారు ప్రస్తుత ప్రభుత్వముతో సహకరించ చేయవలయును. అట్లు కానిచో ... పోరు ఏర్పాట్లలో ... సహకరించ ... యున్నారు. ... అభిప్రాయములో యీ సందర్భమున ... వారిలో సమానత్వము పరస్పర ... కలదు. కాని రెండు పక్షముల ... సత్యము లేదు. వీలైనన్నిటిల్లా ప్రభుత్వము ... కాంగ్రెసు రెండవల ఉపన్యాసము ... న్నానే యున్నారు,

ఫలితమేమంటే ప్రభుత్వము ... నమేనంది పోయినది. వీటన్నిటికి తోడు కాంగ్రెసు వారికి ప్రస్తుత ప్రభుత్వ ... భారత ... వృద్ధికి తోడ్పడ నని నమ్మకము లేదు, ... మ్మకమునకు కారణము భారతదేశము బ్రిటిషువారి ప్రభుత్వ పద్ధతులను గురించి యిదివరలో ... యిప్పుడు గలుగుచున్న చెడ్డలను ... భారతీయుల ప్రతినిధులను సహకారము కోరుటకంటే వారితో మీ ... మెలసి ... మిప్పటికీ మీ ... కూడా అగష్టు తీర్మానములో ... యున్నది ... తీర్మానము ... తీవ్రపద్ధతుల ... సహాయ ... చుటకు ... కాంగ్రెసు ... యితరులే ... వ్యక్తికి ... నడచిన యెడల ... కార్యములను ... కాంగ్రెసు ... చేయుట కేమియు అధికారము లేదు, కాని యీ తీర్మానము ... ఎదుర్కొన్నారు. యీ విషయములో నేను ... యున్నాను. ... మార్పు ... లేదు,

తాము ... 'జ్ఞానము' ... మాను ... బుద్ధిని ఎత్తి చూపినారు. కాని యీ మాదిరి ... గూడ, యీ తీర్మానము యొక్క ఫలితము "యుద్ధకార్యక్రమ ... గలించు" ... తీర్మానము ... కన్నిటికి, సత్యాగ్రహ ... కాంగ్రెసు నాయకులను అరెస్టు చేయుటకు ... వాటి బాధ్యత ... ప్రభుత్వ ... యీ గడబిడ లన్నిటిని ... తీర్మానకర్తలు కారు.

తామా సమయములో ... యున్నామని ... జపానువారు ... ఆధారపడి ... ఎంత బాగుండెడిది ... వారు సమయములో ... అప్పుడు జరిగిన రక్తపాతము ... నిరోధించి యుండెడివారు. జపానువారు ... ఎత్తివేయుట అసంభవమై ... యుండెడి. ... పరిస్థితులవశాత్తు అట్లు జరుగలేదు. అందుకని యింతకు ... మనము వదలలేదు. ప్రభుత్వమువారు గూడా ప్రజల స్వాతంత్ర్యమును, సత్యము ... వదలక ... నవలంబించుచున్నారు.

నిర్బంధితులను గురించి క్రొత్తగా చేయబడిన ఆర్డినెన్సును నేను చదివి ... అని "వల్లకాసనము" అని పత్రికలు ... కాని ... ఆందోళన ... దేశమునంతకు చెలరేగెను.

ప్రస్తుతము వైస్రాయిగారి సింహాసనము నుండి వెలువడుచున్న ఆర్డినెన్సుల ప్రవేశముతో అచట ... తేజో హీనమైన బడుచున్న ... ఒకరాష్ట్రము నందు మాత్రమే మార్షల్ లా ప్రయోగింపబడినది కానీ నేడు భారతదేశమంతయు ఆనియమములతోనే పాలింపబడుచున్నది. పరిస్థితులు దినదినము క్షీణించుచున్నవి. ఒకనిప్పు ... న్యాయస్థానముచే మీ వద్దనూ ... నేరారోపణల నన్నిటిని విచారింపజేసి తీర్పు ... మీరు మీ ప్రకటనలు ఉపసంహరించుకొనుట ఉచితమని నేను సూచించుచున్నాను.

నేను యీ ఆహ్వానమును నమ్మకముతో చేయుటలేదు. ఎందుకనగా కాంగ్రెసు నాయకులతో సంబంధించిన విషయములలో ప్రభుత్వము వారు, ఒక్క వ్యక్తియే, నేరారోపకుడుగాను, న్యాయాధిపతిగాను, జైలరుగాను అధికారము నిచ్చి యున్నారు, ... తమ నిర్దోషిత్వమును నిరూపించుకొనుట అసంభవము. న్యాయస్థానముల యందలి తీర్పులను గూడ నిరర్థకములుగా జేయు ఆర్డినెన్సులు క్రొత్తగా వచ్చినవి. ఈ అసాధారణ పరిస్థితులలో వ్యక్తి స్వాతంత్ర్యము గాని, భద్రముగా యున్నదని చెప్పవీలు లేదు. యిది యుద్ధ కారణమువల్లనని బహుశః మీరు జవాబు చెప్పవచ్చును.

భారతదేశమంతా ౪౦ కోట్ల మానవులతో నిండియున్న ఒక చెరసాలవలె ... మీరు దానికి సర్వాధికారులు, ప్రభుత్వం ... చెరసాల ... యీ పెద్ద జైయిలు ... సందలి ... అంతర్భాగముల

మీరు మీ జాబులో వ్రాసిన అభిప్రాయములతో నేను ఏకీభవించుచునాను ... ప్రభుత్వము ... అని తలచుచున్నాను. ప్రభుత్వము ... హృదయమునందును దృష్టియందును ... పద్ధతియందును మార్పుగలుగనంతవరకు నేను నిర్బంధము నందుండు తృప్తిపడెదను.

నేజేయు ... పద్ధతుల ద్వారా ఒక్కటనని ... మీరు అంగీకరిస్తారని తలంచుతాను ఏమంటే నన్ను నాతోటి నిర్బంధితులను యీ బంధిఖానా నుండి తొలగించి యిప్పుడు మాపై వ్యయము ... దానిలో పదవ వంతు వ్యయముతో యుంచగలిగిన ... కారాగారము నకు మార్చండి నే చెప్పిన విషయములను బట్టి శ్రీ మీరాబాయి గారిని పునర్విచారింప బడుచున్నదని తెలుసుకొనుటకు సంతసించుచున్నా.

మీ విశ్వాసపాత్రుడు

యం. కె. గాంధి

నల్లగొండ

వైదికాంధ్ర బాలికా పాఠశాల

(స్వ. వి)

౧౯౪ సద్దైనుదినము శ్రీ వేదవ ... యీ పాఠశాల ... తెరువబడినది. ప్రస్తుతము ౫ నూరుమంది విద్యార్థినులు విద్యనభ్యసించుచున్నారు. పాఠశాల పక్షమున బాలికా వసతి గృహము కలదు, ఇంతకుపూర్వమీ వసతిగృహములో ... బాలికలకు వసతి ఏర్పాటులుండెను. కొత్త యీ సంవత్సరమునుండి ౧౦సీట్లు ఎక్కువ చేయబడినవి, ఆషాడ బ॥ అమావాస లోగానూతన విద్యార్థినుల ప్రవేశము ఆపివేయబడును గావున ఇలోగా కోరువారు వసతిగృహములో చోట్లు ప్రత్యేకింపుకొన ... కార్యనిర్వాహక వర్గమువారు కోరుచున్నారు,

యూనాని హోమియోపాథిక్ పాఠశాల, హైదరాబాదులో నున్న నిజామియా హోమియోపాథిక్ కళాశాలకనుబంధముగా నల్లగొండలో ఒకపాఠశాల (మాలభారి వీధిని) స్థాపింపబడినది. దీనికి అధ్యాపకులు డాక్టర్ వెంకట నారాయణగారు, ఎం. డి. ఎచ్, ఎం. ఎస్. ఎచ్. సి., ఈపంస్థనందు ప్రథమ సంవత్సరపు పరీక్ష ఎల్. ఎమ్. ఎచ్ ... పరీక్ష ఎ.బి. ఎచ్, కి విద్యార్థులు ఉర్దు తెలుగుభాషలలో తయారు. చేయబడుదురు కోర్సు ౩౦ ... దరఖాస్తులు ... వ్యవస్థాపకులు ప్రకటించి యున్నారు. ఈ పరీక్షలకు ఉన్నత విద్య నభ్యసించినవారే కావలయునను నియమము లేకుండుట ఇందలి విశేషము, ... ఎక్కువ లాభమునిచ్చు ఈ వైద్యము అభ్యసించ దలచిన వారికిది సువర్ణసమయము.

ఆంధ్ర గ్రంథాలయము

ఇది ప్రస్తుతము ... లోనున్నది, ప్రముఖులలో కార్యోత్సాహము లేమియే దీనికి కారణము. ఆహాయ వ్యయముల పరిశీలించుచు, ఈ ఉచిత సార్వజనిక విద్యాసంస్థను పునరుద్ధరించు ఆవశ్యకత ఎంతేనియు కలదు.



ఆంధ్రవిద్యాలయము (ఇండియా)

స్థలము: బి. ౭౯౪ కట్టెలమండి సందు. లాల్జీ మేఘ్జీ కట్టెల దుకాణం పక్కల సందు. రెండంతస్తుల భవనం చాలా విశాలమైన బంగ్లాలో ౧ అమర్దాదు౧౩౫౩ నుండి స్కూలు ప్రారంభమైనది. తెనుగు పిల్లల కిది చాలా మంచి అవకాశము వెంటనే ఆలస్యము చేయకుండా ఈ స్కూలులో చేరవలెను.

౧౦ సంవత్సరములకుపైగా ఉత్తమాధ్యాపకులని పేరుపొందిన ఒక ఆంధ్ర బి. ఏ., బి. ఇ. డి. గారిని ప్రధానోపాధ్యాయునిగా నియమింపనైనది. విద్యార్థుల ఆరోగ్యం, ఆచరణ, విద్యాభివృద్ధిని గురించి జనకులకు వెంటవెంట తెలుపబడును.

కథలు

అసమానుడగు దాత

ప్రాచీనకాలములో అరబిస్థానములోని జనులలో కొన్ని ఉత్తమగుణాలు వ్యక్తమై యుండెను. వారిలో జ్ఞానతృష్ణ, కవితాసక్తి, వ్యాపారదక్షత, చరిత్రరచన, వంశాభిమానము, దాతృత్వప్రపోటీ, విశేషముగా కానవచ్చుచుండెను.

దాన ఆత్మసంపత్తిని తెలుపు రూక గాథ యిచ్చట ఉల్లేఖించుచున్నది.

ఒకనాడు కాబాపట్టణములో ఖాజీ సాహెబ్ కచ్చేరిలో ముగ్గురు పనిలేని అరబ్బులు ఉబుసు పోకకై అదీయదీ మాట్లాడుచూ మన అరబిస్థానములో ఉత్తమోత్తమ దాత యెవ్వరో అను చర్చలోనికి దిగిరి. అబ్దుల్లా బిన్ జాఫర్ వంటి దాతలే లేరు అని యొకడన్నాడు. అతడు హజరతు మహమ్మద్ సల్లల్లా అలేవసల్లం గారి మేనమామ గారి కుమారుడు, అతడేమి తాకసయ్యా, దాతఅంటే ఖైస్ ఇబన్ సాద్ ఇబన్ ఒబేదా అతడేదాత. మరొకరికా విషయము చెల్లదని రెండవా డన్నాడు. వారిద్దరి నిర్ణయములు సరికావు కౌసగోత్రమువాడైన అరాబా గారే నిజమైనదాత. అతని ముందట హాతింతాయి సూర్యునిముందు మశాల్ వంటివాడు అని మూడవవాడు తనతీర్పును వినిపించెను.

తమతమ నాయకుల గుణగణాలను వర్ణించి వర్ణించి తమ వాద మే సరియని వాదించుకొన్నారు. అరబ్బుల వాదము ప్రసిద్ధమేకదా. వాక్ప్రవృత్తములో మొదలై జంబియా ప్రయోగముతో అంతమొందును. ముగ్గురివాదనములో కాలము ఉద్దేకానికి, గొంతుకరాల సుబ్బించు రంగులకు వీలిన్ని కొదవలేదు. జంబియాలమీద చేతులు పడెను. రాగము ప్రశమించి ఆపస్వరములోపడు చున్నదని వారి భీకర కోలాహలమును గమనించు చుండిన ఒక పెద్దమనిషి వారినిజూచి- "మూర్ఖ మహాశయులారా! మీకేల శుష్కవాదములు కార్యమున పొరలాడుచున్నారు. ఎవరికథానాయకునివద్దకు వారేగి సహాయము కోరుకొందురు, వారిచ్చుసహాయ విధానమునుబట్టి తుదినిర్ణయము చేయవచ్చును." అని ఒకరకగా ముగ్గురున్నారు ఏకవాక్యంగా- "మర్హబా, షాబాష్. ఈ పెద్దమనిషి తీర్పును ఒప్పుకొన్నాము" అని వారు మాటకట్టి పరీక్షాకాండము ప్రారంభించిరి.

అబ్దుల్లావద్ద కతని అభిమాని వెళ్లెను. అసమయములో ప్రయాణోన్ముఖుడై అబ్దుల్లా తన యొంటె నెక్కబోవుచుండుటను గాంచి యిట్లనెను. "రసూలల్లాగారి మామగారి కుమారరత్నమా! నేను బాటసారినైనాను. చాలా అవసరములో చిక్కుకొనినాను" అని అడిగెను.

* *

"సాంధా! ఇదిగో ఈయుష్ట్రమూ దీనిపైనున్న వస్తువులన్నీ నీవే. ఇక సుఖముగా బాటసాగించుము" అని అన్నాడు, ఒంటెపై పట్టుబట్టల పెట్టెలూ రెండు బంగారు దీనారాలూ ఉండెను.

రెండవవాడు తామెంచుకొన్న ఖైస్ ఇబన్ సాద్ వద్దకు వెళ్లెను. ఖైస్ బానిసవాడు మర్యాదగా సలాములేకుం అని సత్కరించి "మహాశయా మా యజమానిగారు నిద్రలోనున్నారు. వారికి శ్రమ కలుగకుండా నేను చేయగలిగిన సేవ యేమైనా యుండిన సెలవీయగలరు" అని పలికెను.

"ఆం ఏమీ లేదు కాని నేను ముసాఫిరును. బాటలో కాస్త ఇబ్బందిపడినాను. మీ దొరగారి సహాయమడుగుదమని వచ్చితిని" అని తెలుపగా అందుపై గులాము ఇట్లనెను. "ఇంతమాత్రానికే మా సర్కారువారిని లేపుటయెందుకు ఈ సొమ్ము ఇంతలి స్థిరదలా నిలింతా నడుచే తమకు కావలసిన తీసుకొనివెళ్ళండి ఇంటిలో ఇప్పుడు 3000 దీనారాలేయున్నవి. తీసుకొనుడు. ఇదిగో ఈ అనవాలు తీసుకొని మా ప్రభువుగారి ఉష్ట్రశాల వద్దకు వెళ్ళుడు, మీకు ఒక లొట్టియను ఒకబానిసను ఇయ్యగలడు. సరేనా ? అని అన్నాడు, ఆదే విధముగా ఇచ్చినదితీసుకొని అతడు వెళ్లిన పావుగంటకు నే యజమానిమేల్కొని బానిసవాని సత్కారమును విని ఆనందించి వానికి స్వాతంత్ర్య ప్రదానము చేసి "ఓరే నా మనస్సుకు బాధ కలుగుతూయున్నది. నన్ను లేపియుంటే యింకా చాలా చాలా యిచ్చి యుందును కదా. అట్టిభాగ్య మబ్బకపోయెనే అని విచారపడుచున్నాను" అని పల్కెను.

మూడవ అభిమాని తనకథానాయకుడగు అరాబావద్దకు వెళ్లిన సమయములో యతడు నమాజుకు పోవుటకై తనకు చూపుచెడియుండినందున యిద్దరి బానిసలపై ఊని నడుచుచూ ఇంటినుండి బయటికి వచ్చుచుండెను. ఆగంతుకుడు సలాముచేసి తనకేదైనా సహాయము చేయుడని వేడగా అరాబా వెంటనే తనకు ఆధారభూతులై మిగిలియుండిన ఆ బానిసలనిద్దరిని వదలి వీరిని తీసుకొనిపొమ్ము, యాల్లారబ్బులాఅమీన్ నావద్ద ఇంకేమియును లేకపోయెను కదా. అయ్యో ఈ అర్థిని నేను తృప్తిపరుప లేకపోతినే" అని చేతులు చరచుచు గట్టిగా వాపోయెను. "అయ్యా, మీరు గ్రుడ్డివారు వృద్ధులు, మీ కాధారభూతులైన సేవకులను తీసుకొనజాలను" అని ఆగంతుకుడు నిరాకరింపగా "ఇచ్చినదానిని తిరిగి గ్రహింపను. మీరొల్లకుంటే వీరికి స్వాతంత్ర్యమిచ్చి యిప్పుడే పంపివేయుదును" అని పలుకుచు చేతులతో గోడల జవురుచూ కాళ్ళతో నేలను తడవుచూ మసీదుదిక్కు వెంగమై వెళ్లిపోయెను.

ముగ్గురిలో ఎవ్వరు దాతృశిఖామణులు? అని ముగ్గురు పరీక్షకులు మరల అదే ఖాజీ కచ్చేరిలో సమావేశమై తమతమ అనుభవాలనే పరస్పరము విమర్శకర్పించిరి. ముగ్గురున్నూ తుదకు అరాబాయే దాతలపదాత అని ఏకగ్రీవముగా తీర్మానించి వాదమునకు స్వస్తి చెప్పిరి.

శ్రీ॥ శే॥ బహాదర్

అకస్మాత్తుగా గుండె ఆగి నిద్రలో చనిపోయిరి

మ. ఘ. వ. నిజాంగారి సంతాపము

హైదరాబాదు నగరములో ౨౦ అమర్దాదు (ఎలిజాక్) నాటిరాత్రి ౧౧గంటలవేళ మాల్వీ బహాదరుఖాన్‌గారు గ్వాలియరులో కొంతకాలము ఉద్యోగము నిర్వహించిన లియా ఖతలా ఖుగే షి గారితో కలిసి హైదరాబాదు హైకోర్టు న్యాయమూర్తులైన మాల్వీ హాషిమలీఖాన్‌గారి యింటికి స్వయముగా మోటారు నడుపుకొని విందుకై వెళ్ళిరి. ఇంకను విందు ప్రారంభము కాలేదు. లోపాలిరా మాయణము కావించుచుండిరి. మొదట్లనున్న బహదురుఖానుగారు హుక్కా తీసుకొని గుడగుడ పీల్చు చుండిరి. పొరపొయినట్లుగా రెండుమాటలు దగ్గి తలగడ్డపైని క్రిందబడెను. డాక్టర్లకు టెలిఫోను చేసిరి. వారు వచ్చులోపలనే బహాదురుఖాను గారు మరణించి యుండిరి. వారి యింటికి టెలిఫోనుచేసిరి. ఆతనిభార్య మహాదుఃఖముతో అచ్చటికి వచ్చువరకే ఖానుగారు ఆణువులు వదలిరి. వారికికొంత కాలమునుండి గుండెజబ్బుండెనట, గతసంవత్సరము గొంతు జాడ్యమున్నదని కొన్ని మాసాలు చికిత్స పొందిరి. ఇప్పుడువారుగుండెజబ్బుతో గుండెఆగి నందున మరణించిరని వైద్యుల భిప్రాయ పడినారు. రాత్రియే నగరంలోవార్త వ్యాపించి పోయెను. తెల్లవారవచ్చు ఉర్దూపత్రిక లలో ఈ వార్త ప్రకటించిరి. మాల్వీగారి దేవిడీ ముందు తెల్లవారి జనులు మూగిరి. గొప్పఅధికారులు, నవాబులు, నాయకులును వెళ్లి చాలాకచేరిలు తొందరగా మూసిరి, చాలాస్కూల్లు కూడా తొందరగా మూసిరి. మొసల్మానుల దుకాణములు పూర్తిగా మూసిరి. సాయంత్రము హిందువుల [illegible] ... మ. ఘ. వ. నిజాంగారు మాల్వీ దేవిడీకి వెళ్ళిరి. శవమువద్దనుండి [illegible] వారితో మాల్వీగారి కార్యక్రమము [illegible] బాగా సాగించుడని చెప్పిరి. తర్వాత మాల్వీగారి జనానాలోనికి వెళ్ళిరి. మాల్వీగారి [illegible] వారిని పట్టుకొని ఏడ్చిరి. వారినోదార్చి శ్రీవారు వాపసు వెళ్ళిరి. శ్రీవిరాజు యువరాజా గారున్ను, ప్రధానామాత్యులు ఇతరమంత్రులు ఆలోకొందరున్నూ వెళ్లిపరా మర్శించిరి. మ. ఘ. వ. నిజాంగారు మాల్వీగారి శవమువద్ద ఇట్లు సెలవిచ్చిరి—

"ఇతడు తనజాతికి తనమతానికి చేసినసేవ శాశ్వతముగా సజీవముగా నుండగలదు. ఇతనికివలె [illegible] ... ప్రతిదినము మాకు ఇతని ఆరోగ్యము చెడియుండెను. నీవుఇట్లు అత్యధిక శ్రమ చేయరాదనుమాట అని అప్పుడే చెప్పియుంటిని, (దుఃఖపూరిత వారినిచూచి) ఇక మీఅందరికిని ఒకేపనిఅవసరం బహాదుర్‌యార్‌జంగునే మీరొక్క ఉదాహరణముగా గ్రహించుడు. ఆతని మరణపు దుఃఖము (శవమునజూచిన) రోగ ఆత్మ మీదియు లేదు, ఆరునెలలు మంచము పట్టినా కరిగి పూనికి కాదు ఇతని గుణగణాలు కొంతకాలము అందరు [illegible] సంతాపహేతువు (సమీపముననున్నవారితో) ఇతడువదలిన పనిని సజీవంగా ఉంచండి. ఇతడు మొదలు పెట్టినదానిని పూర్తిచేయుడు, ఇతడు తనమతానికి తన ముస్లిం వర్గానికి చాలాగొప్ప సేవ చేసినాడు. (హాషిమాల్వీఖానుగారిని చూచి) ఇక డెట్లు చచ్చెను అని వివరాలను అడిగి తెలుసుకొనిరి.

ఘ. వ. బీరారుయువరాజాగారిట్లనిరి— "ప్రసిద్ధ భక్తుడు, దేశభక్తుడు అంతరించిపోయెను." పలువురు హిందూ ముస్లిం నాయకులు తమసంతాపమును తెలిపిరి. హిందువులలో యం. నరసింగరావుగారు, రావి నారాయణరెడ్డిగారు, ఎల్లారెడ్డిగారు, జనార్దనరావుగారు, రామాచారిగారు, వైద్యగారు ముఖ్యులు.

బహాదుర్‌ఖానుగారి శవాన్ని సాయంత్రము ౬ గంటలకు బయటికితీసి ఆఖీ గాబాదులోని ముస్లిం గోరీ మైదానానికి తీసుకొనివెళ్లిరి. శవమువెంట సుమారు ౩౦వేలమంది నడిచిరి, వీధులలో చాలామంది నిలిచిచూచి కొంతవరకు వెంటవెళ్లి తిరిగిపోయిరి. రాత్రి ౯గంటలకు శవము గోరీలోదించబడెను.

మ. ఘ. వ. ప్రభువుగారు మరునాటి నుంచే దక్కన్ పత్రికలో అతని స్మృతిదినము వచ్చునట్టి పార్సీ [illegible] ప్రకటించినారు. దానిక్రిందనే ఫార్సీలో ఇట్లువ్రాసినారు— "స్వార్థముగా ఆతని ఉత్సాహము జాతికి తనమతానికి చేసినసేవ ప్రశంసాపాత్రము. అతను ప్రభువునకు రాష్ట్రానికి సారంపర్యభక్తిని చూపినాడు, దేవుడతనిని అనుగ్రహించుగాక" మరొకమాట చెప్పుచున్నా "ప్రిన్సుఆఫ్ బరారు"నన్ను రోజ ప్రకటనానికి అతనియింటికి వెళ్ళితిమి "జూనియర్ ప్రిన్సు" అస్వస్థతవల్ల రాజాలకపోయెను.

గమనిక: అతని జాగీరు మరియు వివిధ విషయములపై ఆలోచించుచుంటిమి కాని దేవుని దయ అంగీకారము కాలేదు. అయినదే మేము జాగీరు విషయమై [illegible] చేయువిషయం కొంతవరకు తెలిసియుండెను"

వైదికధర్మప్రచారము

ఆర్యసమాజము జోగిపేటలో ౨౧-౬-౪౨ నాటి సాయంకాలము శ్రీ బి. యం- గుప్తగారు ప్రధాన మరియు శివసింహాగారు ఉపదేశకులు భజనికులు ప్రచారార్థమై వెడలినారు సాయంకాలమునకు వెళ్ళిరి. గుప్తగారు పోగానే గ్రామప్రముఖులు మరియు వ్యాపారస్థులు గుంపులుగా కూడి శ్రీ గుప్తగారికి పుష్పమాలలతో స్వాగతమొసగిరి- వెంటనే గుప్తగారు అక్కడ గ్రామ సమీపంలోనున్న శ్రీమల్లికార్జున దేవాలయమును పురాతనమై పడిపోయినదానిని చూచిరి- తర్వాత సంధ్యాసమయమైపోయినందువలన సంధ్యచేసిరి- తర్వాత భజన ఆరంభమయ్యెను. శ్రీ ఆర్- శివసింహాగారు మద్యపానమువలనకలుగు నష్టములను గూర్చి పాటలుపాడిరి- గుప్తగారు దానిని చక్కగా తెలుగుభాషలో బోధించిరి- పత్రికలు పుస్తకములు తెప్పించి చదివి ఒకపాఠశాల స్థాపించి బాలురకు విద్యచెప్పించవలెనని మనవిచేసిరి- తర్వాత ఆర్- జ్ఞానేంద్రగారు ఆర్యసమాజం మన్నియునీతి ప్రాచీన మహావీరులు ఆంధ్రదేశమున జన్మించిన భక్తపోతన మన ప్రాచీన సార్వభౌమరాజ్యము విషయముపై ఉపన్యసించుము విద్యావంతులైనఆదర్శకులు అగుదురుగాకయని ప్రార్థించిరి-

---

౨౦౦ఆమర్దాదు ఉదయం ౧౦గం॥లకు తాలూకా మానుకోటలో ౧౦మంది రైతులు తమవ్యవసాయ మరియు కుటుంబ అవసరాల లెక్కలు తీసుకొని తాలూకా ఆంధ్రమహాసభ కార్యదర్శిగారి అధ్యక్షమున డిప్యూటీతహశీల్దారు తీసుకొని వెళ్ళారు. రైతులు తమకష్టాలు తాలూకాదారుకు తెలిపిరి- అందుపై వారు రైతువ్యవసాయ కుటుంబ అవసరాలకు పోగా మిగిలివుండునే ధాన్యం తీసుకోవలెను మీరు యింతమారము ప్రయాసపడ నవసరములేదు- మీఅవసరాల లెక్కలు తహశీల్దారుకు తెలిపిన వారు విచారించగలరు అనిచెప్పిరి-

తాలూకా ఆంధ్రమహాసభ కార్యదర్శి
శ్రీనివాసరావు మానుకోట

నోటీసు

ఇందు మూలకముగా సర్వజనులకు తెలియ జేయబడున దేమనగా వృద్ధాప్య దశలో మతిస్థిమితములేక యున్న రేమిడిచర్ల నాగయ్య వ॥ రామయ్య. సా॥ రేమిడిచర్ల తా॥ మధిర జిల్లే వరంగల్ (నాపిన తండ్రి) గారిని దురాలోచన, దురాశాపరులగు కొందరు వ్యక్తులు భూముల ధరలు మొదలగు ఆర్థికాది విషయముల లో అనేక విధములగు దుర్భ్రమలకు లోనగునట్లుగా దుర్బోధలచే ప్రేరేపించుచూ ఈనోటీసును జారీ చేయవలసిన అగత్యమును నాకుగల్గ జేసినవారగుచున్నారు. సదరు నాగయ్యగారి నుంచిఎవ్వరును ఎద్విధమగు స్థిరాస్థి అన్యాక్రాంతము, ప్రాంసరినోట్లు, తాకట్టుపత్రములు మొదలగు దస్తావేజులు వ్రాయించుకొనరాదు. ఇందుకువ్యతిరేకముగా వ్రాయించుకోబడు కాగిత పత్రములన్నియు అక్రమమైనవిగా నెంచబడుటేగాక, అట్టివి వ్రాయించుకొనువారలు నాకు సంభవించు నష్టములకు సివిలు క్రిమినలు వ్యవహారరీత్యాగూడా సర్వ విధముల బాధ్యులగుదురని గట్టిగా తెలిసికోవలయును. సదరునాగయ్యగారి ముఖ్యసామీప్యవారసుడగు నన్ను సదరు నాగయ్యగారి నెరింగిన వారలెరుంగని విషయముకాదు ఆస్తినన్యాక్రాంతము చేయగల అవకాశమెద్విధము గాను సదరు నాగయ్యగారికి లేదనియ్న్ని, అట్టివారినుంచి ఎవరున్నూ ఆస్థిని సంక్రమింపజేసి కొనగూడదనిన్ని తెలియజేయుబడుటకే ఈనోటీసు ప్రకటించబడుటకు కారణమనిహెచ్చరించుచున్నాడను సదరువిషయములను ప్రతికూలముగా ప్రవర్తించిఆనవసరముగు వ్యయప్రయాసల పాలుగాకుందురుగాక!

ఇట్లు
రేమిడిచర్ల వెంకటకిషన్ రావు
వల్లోటయ్య
రేమిడిచర్ల మధిర తాలూక,
వరంగల్ జిల్లా
౨౧-౭-౧౯౪౨ ఖ.

Vol. 19 No. 16

గోలకొండ పత్రిక

Golconda Patrika

[illegible] Monday and Thursday · Hyderabad·Dn·

[illegible] Popular Paper [illegible] the [illegible] Dominions
BEST MEDIUM
— FOR —
ADVERTISEMENT

29—6—1948

నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ

జాతీయపక్ష ఆశయాలు

శ్రీ మందుముల రామచంద్రరావుగారి ప్రకటన

వరంగల్లులో జరిగిన ఆంధ్రమహాసభ సంసర్భమున జాతీయపక్షమువారు తటస్థవైఖరి అవలంబించి మహాసభ సమావేశములో పాల్గొనకుండిన కమ్యూనిస్టులు మరియు జాతీయపక్షమువారి మధ్యన ఏర్పడిన అభిప్రాయభేదములు వెల్లడి అగుచున్నవి. తెలంగాణాలోని వివిధప్రదేశాలవారు ఆంధ్రజాతీయపక్షమువారి ఆశయములను (Creed) వ్రాతరూపమున కార్యక్రమమును స్పష్టపరచుటకై లేఖల ద్వారా కోరుచున్నారు. ప్రతివ్యక్తికి వ్యక్తిగత సమాధానము యిచ్చుటకన్న ఈవిషయములన్నిటిని పత్రికా ప్రకటనద్వారా దేశీయులకు స్పష్టపరచుట అవసరమని యెంచుచున్నాను.

ఆంధ్రమహాసభ మొదటినుండి ఏదొక పార్టీ కొందినసంస్థ కాదనేసంగతి జగద్విఖ్యాతమైనవిషయము. ఈవిషయము అందరికి అన్నిపక్షాలకు అన్నివర్గాలకు సంబంధించిన సంస్థ అందరికి సంబంధించిన సంస్థయైయున్నదనే యిది జాతీయసంస్థగా వర్ధిల్లినది. ఏమతము, వర్గము పక్షమునకు సంబంధములేని అందరికి సమాన ప్రాతినిధ్యస్థానము వహించి ఆంధ్రులందరి సర్వతోముఖాభివృద్ధికై పాటుపడుచుండిన సంస్థయిది. దేశములోని వివిధమతములు, వర్గములు, [illegible] మధ్యన పరస్పర సామరస్య సమన్వయములను పెంపొందించి, సర్వసమ్మతితో రాజకీయ, ఆర్థిక, సాంఘిక, స్వాతంత్ర్యాన్ని సంపాదించుటయే ఆంధ్రమహాసభ ఆశయమైయుండినది. ప్రజాస్వామికము దీని గమ్యస్థానము. ఇందువల్లనే వర్గసంఘర్షణలతో ఆంధ్రమహాసభ అతీతమైయుండినది— పరదేశీయులను, దిగ్భ్రాంతులను పొందుటకు అవలంబించే విధానములుకూడా, నిర్మాణములుగా యుండుట అవసరమైనదనసత్య-అహింసలు, ఆంధ్రమహాసభకు ముఖ్యసూత్రములైనవి. ఈవిధముగ అతుప్రతమగారేర్పడిన సాంప్రదాయములనుకమ్యూనిస్టు మిత్రులు కూలద్రోయుటకు నడుముకట్టిన సంగతి తెలియనివిషయముకాదు. కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతములను ఆచరణలో పెట్టుకొనుటకు చలామణికోసమున్న ఆంధ్రమహాసభను వశపరచుకొనుటకు సంసిద్ధులైరి. కమ్యూనిస్టులు మొదట ఆంధ్రోద్యమ స్థాపకులు, జాతీయపక్షమువారు నాగరికయనంతమున తమ పార్టీ [illegible] మిగతా వారి నందరిపై యసత్యపునిందారోపణ. అసహ్యకరమైన దుష్ప్రచారమును సాగించిరి. వారు ఆపాదించిన నేరములలోనుండి ముఖ్యమగు కొన్నిటిని ఈ క్రింద పొందుపరచుచున్నాము.

౧ ఆంధ్రమహాసభ దేశముఖ్‌, దేశపాండ్యాలు, వతన్‌దార్లు మరియు, ధనికవర్గములకు, బహుమ కలిగించుచున్నది. ఈ వర్గములవారు స్వలాభాపేక్షతో యీ సంస్థను యుపయోగపరచుకొనుచున్నారు.

౨ ఆసారకమిటీలను నిర్మూలించ యత్నించుచున్నారు.

౩ జాగీర్దార్లు, వకీళ్లు, కార్యకర్తలకు అన్ను తగులచున్నారు [illegible] స్వార్థపరత [illegible] వృద్ధి [illegible].

౪ [illegible] కమిటీలను [illegible] చేసికొనియున్నారు. వీరు [illegible] సమమును [illegible].

ఇంతేకాదు, [illegible] ఆరోపణలు కల్పించినవారు ఈ కమ్యూనిస్టులు. [illegible] పత్రికా ప్రకటన, బూటకపు ప్రచారముతో ఒక ఉద్యమము లేవదీసి [illegible] రెండే విధానాలుండెను.

౧ కమిటీలవల్ల [illegible] కమ్యూనిస్టులకు తోడ్పడుట.

౨ ఆందరు [illegible] అవలంభించుట.

దీర్ఘముగా ఆలోచించిన పిదప రెండోమార్గమే శ్రేష్ఠమని తోచినది. [illegible] కమ్యూనిస్టులకు తోడ్పడియుండినచో [illegible] కలహాములు అధికసంఘర్షణలకు తావు కలిగినది ప్రమత్తతచర్య [illegible] ఏర్పడిన [illegible] పనులు, అధికారప్రియులు ఎక్కడ [illegible] ప్రజాస్వామ్య కార్యక్రమమునకు గోచరించేదికాదు. అధికార కాంక్షులు ఎక్కువైనచో తటస్థవిధానము నిరీక్షించవలసినది.

ఆరుతరువాత నిరీక్షించవలసిన తరవాతి పూర్ణ సభ జరిగినది. ఈ మహాసభకు క్రమేణ ఏర్పడిన సాంప్రదాయములు ఎంతవరకు పాటించబడినవి, మహాసభలో చేసిన ప్రతినిధులు, ప్రేక్షకులే నిర్ణయించుటకు అర్హులు. ఈసారి మహాసభ కమ్యూనిస్టుల ఆశయాలను, వారి పరస్పర [illegible] గించుకొన్నది. వేరిని మహాసభకు విచ్చేసిన ప్రేక్షకులు, ప్రతినిధులే నిర్ణయించాలి. కమ్యూనిస్టులు జాతీయనాయకులలో ఎవ్వరూ తమకు ఆశయాలు మరియు విధానములలో సత్యసంధులుకారని, మరియు ఎవ్వరు నిస్వార్థముగా ప్రజాసేవచేయుచున్నారని ప్రజలు నిర్ణయించుకొని వదలుట ఉచితము.

ఆంధ్రకమ్యూనిస్టుపార్టీ ఇంతవరకు తమ ఆశయాలను కాని, తమ సాధక విధానాలను కాని, ప్రకటించలేదు. బహుశః ఆసందర్భము రానేరాదేమో! తమ ఆశయములు, [illegible] విధానములను దేశీయుల ఎదుట పెట్టుటకు బదులు, [illegible] ఆంధ్రమహాసభ కార్యక్రమమే తమ కార్యక్రమమని తెలుపుతారు. ఆచరణమాత్రము భిన్నముగా ఉండుట సహజము. కాని మాజాతీయపక్షమునకు ఏరహస్యము, గుప్తమార్గము లేదు. మా ఆశయాలు మరియు సాధకవిధానాలు కూడ బహిరంగమైనవి.

ఆంధ్ర జాతీయపక్షము ఈ క్రింది ఆశయాలు గలదై నెలకొల్పబడినది,

౧ అసఫ్‌జాహి రాజవంశము యొక్క ఛత్రచ్ఛాయక్రిందట బాధ్యతాయుత ప్రభుత్వము పొందుట.

౨ ఆర్థికముగాను, సామాజికముగాను సంఘములోని ఒకవర్గము మరియొకవర్గముపై అన్యాయమును, అత్యాచారమును చేయుటకు [illegible] అవకాశములను తొలగించి, క్రమవికాస విధానమువల్ల భిన్నవర్గముల మధ్యగల ఉచ్చనీచములను తొలగించుట.

సాంఘిక, ఆర్థిక, రాజకీయాలలో ప్రజాస్వామికముపైన ఆంధ్రజాతీయపక్షమునకు గాఢమైన విశ్వాసమున్నది. ఇదేవిధముగ ఆంధ్రమహాసభ కూడ ఇదే సిద్ధాంతాన్ని విశ్వసించినది. రాజకీయప్రజాస్వామికము నెలకొల్పుట సాధ్యపడదని జాతీయపక్షము నమ్ముతుంది. ఇంతేకాదు రాజకీయముగా ప్రభుత్వముపైన ప్రజలకు [illegible] చేయుటకు అధికారము లేకుండ వ్యక్తులయొక్క ఆస్తిని, సంపత్తిని ప్రభుత్వ ఆధీనములోనికి తేబడినచో, చాలా అసహ్యకరమైన నియంతృత్వము విజృంభించునని యు, దీనివల్ల దేశీయులకు [illegible] జాతీయపక్షము విశ్వసిస్తుంది. ఈ [illegible] జాగీర్దార్లు [illegible] బదులు, [illegible] ఆర్థిక [illegible] శ్రేష్ఠమని జాతీయపక్షము భావించుచున్నది [illegible] వర్గపోట్లాటపై విశ్వాసము ఏమాత్రము లేదు. ఈసంఘర్షణల తత్వము [illegible] మనదేశము భారతదేశానికే విశేష [illegible] దేశానికి [illegible] జాతీయపక్షము [illegible].

కమ్యూనిస్టువారు [illegible] జాతీయపక్షము [illegible].

ఆంధ్రజాతీయపక్షము [illegible] సర్విస్‌ [illegible] గమ్యస్థానము చేరుటకు [illegible] సమస్యలను ఉపేక్షించరాదు [illegible] పట్టుదలకు [illegible] కలిగించుటకు [illegible] అవసరమైన కార్యక్రమము [illegible] అప్పుడప్పుడు సభ్యులకు సందేశాలు ఇవ్వబడును, ఇది [illegible]

ఆది [illegible], ఆంధ్రమహాసభను ఇంతవరకుండిన నిర్మాణాత్మక పద్ధతిన్ని యు జాతీయపక్షమునకు నిర్మాణ కార్యక్రమముగా [illegible] ఆంధ్రమహాసభలో జాతీయపక్షమువారు అధికార పక్షము [illegible] సభ్యులు [illegible] కార్యక్రమము సు నిర్వహించగలరు

బెంగాల్‌ శాసనసభ తుఫాను

కలకత్తా, జూలై ౨౭

బెంగాల్‌ శాసనసభలో, వాణిజ్యపారిశ్రామిక శాఖా మరియు ఆర్థికశాఖా మంత్రులపై విశ్వాసరాహిత్య తీర్మానములు ప్రవేశపెట్టబడెను, ప్రతిపక్షమున ఖాన్‌బహదూర్‌ మహమ్మదలీగారు యీ తీర్మానములకు వ్యతిరేకించుచు, ఇవి అల్పబుద్ధిని, నిరోధతను, విసుగుకు కల్గించునవియై, సభవారి హక్కులను, సభానియమములనుభంగపరచునవియై యున్నవనిరి ఇంతలో సభలో గందరగోళము చెలరేగెను. సభాధ్యక్షుడు తీర్మానప్రవేశము న్యాయముగానే యున్నదనియు, దీనిని తర్కించుటకై వేదినిర్ణయము చేయుటకే వీలుగాకుండా యున్నదనిరా, యీసభ, [illegible] అని చేయబడుటచే, నేడొక్కదినము తప్ప నుండు అవకాశము లేదనియు తెలిపెను. (వ్యతిరేకపక్షము నుండి సిగ్గు సిగ్గు కేకలు) వ్యతిరేకవర్గ నాయకుడైన ఫజలుల్‌హక్కుగారు మాట్లాడుచు, చాలా ముఖ్యమైన రాజ్యాంగ విషయమును చర్చించవలసిన సమయము సభ [illegible] చేయుటకై ఆజ్ఞ లావచ్చినదని వారిని తిరస్కరించవలెను. శాసనసభపై గవర్నరు [illegible] గవర్నరుపై శాసనసభా? అను ప్రశ్న వచ్చినప్పుడు రెండవదే సక్రమము. ఇట్లు కొంత [illegible] మంత్రి [illegible] సలహాతో గవర్నరు సభను రద్దు చేయుట అక్రమము అరాజకమాదై యున్నది. దీనికి తమ అసమ్మతిని తెలుపుటకై వ్యతిరేకవర్గము వారు సభాభవనమునుండి నిర్గమించురని ఫజ్లుల్‌హక్‌గారు నుడివిరి. తరువాత వ్యతిరేకసభ్యులు బయటికి వెళ్లిపోయిరి.

ప్రపంచములో పెద్దఆనకట్ట

సిమ్లా జూలై ౨౩

పంజాబు ప్రభుత్వమువారు చీనాబ్‌నదికి జమ్మూసంస్థానములోయున్న [illegible] ప్రదేశము వద్ద ప్రపంచములోకల్లా పెద్దఆనకట్టను కట్టదలంచినారు. దీనిలోనినీరు ౫౦లక్షల ఎకరములు సాగుచేసి ప్రస్తుతము ౫౦౦,౦౦౦కి లోవాట్‌ విద్యుచ్ఛక్తిని కలిగించుటకు తగినంత యుండగలదు. దీనివల్ల ఏర్పడే సరస్సు ౭౦ మైళ్లు పొడవున వ్యాపించియుండును.

మిగిలిపోవు నీరునంతయు రావినదిలోనికి. గొట్టములద్వారా మాధోపూర్‌ సొరంగముగుండా తీసుకొని వెళ్లించుటకు జమ్మూ సంస్థానములోని పీర్‌ పుంజాల్‌ పర్వతములపై [illegible] ఆమోదించుటకు [illegible] ప్రయత్నము జరుగుచున్నది.